చాతుర్యం

ఆనగనగా అపురూపపురంలో వీరేశం అనే షరాబు వుండే వాడు. అతనికీ కుమ్మరి కనకయ్యకి మాంచి స్నేహం. ఒకర్ని విడిచి మరొకరు వుండేవారు కాదు. వీరేశం గొప్పగా మాటల నేర్పు గలవాడు ఎదుటివార్ని మాటలతో పట్టి వుంచటంలో అతనిదే పై చేయి. అందుకేనేమో, కనకయ్యకి వీరేశమంటే, ఒక ప్రత్యేకమైన అభిమానం, గౌరవం వుండేవి.

ఒకనాడు ఈ స్నేహితులిద్దరూ కాలవగట్టుకు పోయి తిరిగివస్తూంటే కనకయ్యకి యేదో ప్రశ్న అడగ బుద్ధి పుట్టింది.

"వీరేశం! మీ వంశంవాళ్లంతా మాంచి చాతుర్యం, నేర్పు, గల వాళ్ళని అందరూ అనుకుంటారు. మరి, నీలో అవి కనిపించవేం?" అన్నాడు కనకయ్య. వీరేశం మెల్లగా నవ్వాడు.

"అవుతే నా చాతుర్యం కూడా చూడాలని వుందన్నమాట... నేను చెప్పినట్టు చేస్తావా?" అన్నాడు వీరేశం.

"ఏమిటో చెప్పు. తప్పక చేస్తాను."

"మీ యింట్లో బంకమట్టికి కొదవలేదుకదూ! అంచేత మట్టి రూపాయలు తయారుచెయ్యి. రోజుకి కనీసం వందయ్యేట్టు చెయ్యి. అవన్నీ నీదగ్గరే వుంచు. ప్రతిరోజూ మొత్తం యెన్నవుతున్నవీ నాకు తెలియజేస్తూ వుండాలి. మరొక విషయం......ఈ రహస్యం మరెక్కడా పొక్కనివ్వకూడదు" అన్నాడు వీరేశం.

తన స్నేహితుడు యేం చెయ్యనున్నాడో, కనకయ్యకి ఒక పట్టాన అర్థమయ్యింది కాదు. ఎక్కడా పొక్కనివ్వొద్దన్నాడూ అంటే యేదో గమ్మత్తు యిమిడివుందన్న మాట - అనుకున్నాడు...

ముద్దంశెట్టి హనుమంతరావు

"అలాగే వీరేశం...రేపే మొదలుపెడతా" అన్నాడు. తరువాత యిరువురు స్నేహితులు యెవరింటికి వారు పోయారు.

* * *

స్నేహితులంతా ప్రతిరోజూ సాయంత్రమయ్యేసరికి వూరి మధ్య వున్న నావటాయిపై సమావేశమవ్వటం సాధారణంగా జరిగేది. వీరేశం కనకయ్యకి సలహా యిచ్చిన మూడో రోజుకూడా అంతా చేరారు. అందరూ వింటుండగానే వీరేశం అడిగాడు.

"ఏమోయ్ కనకయ్యా! యీ వాళ్టికి మొత్తం యెన్ని రూపాయిలు?" అని. "మూడు వందలయ్యాయ్" చిరునవ్వుతో జవాబిచ్చాడు కనకయ్య. "బావుంది...అలా నీదగ్గరే వుండనియ్" అంటూ వీరేశం తక్కిన వాళ్లతో యితర సంభాషణ మొదలు పెట్టాడు.

రూపాయిల విషయం వినేసరికి అక్కడున్న వారిలో కొందరికి అదేమిటో తెలుసుకోవాలని అభిలాష పుట్టింది కనకయ్యని అడిగి చూశారు...వీరేశంని అడిగారు. కాని లాభం శూన్యం.

ఇలా ప్రతిరోజూ వీరేశం, నావటాయిపై నలుగురు స్నేహితులు కూచున్నప్పుడే కనకయ్యని అడిగేవాడు రూపాయిల విషయం. కనకయ్య వుత్సాహంతో అంతవరకు తను తయారుచేసిన మట్టి రూపాయల మొత్తం చెప్పేవాడు.

పదిరోజులు దాటాయి. రోజుకి నూఱు చొప్పున చేసేవాడు గనుక పదోనాటి సాయంత్రానికి అతని దగ్గర వెయ్యి రూపాయిలు(మట్టివి) వున్నాయన్నమాట.

పదోరోజు సాయంత్రం స్నేహితులందరి సమక్షంలో వీరేశం అడిగాడు.

"ఏమోయ్ కనకయ్యా! మొత్తం యెన్ని రూపాయలయ్యాయ్ యింత వరకు?" అని.

"వెయ్యి సరిగ్గా అయ్యాయ్ వీరేశం" జవాబిచ్చాడు కనకయ్య. వీరేశం చిన్నగా నిట్టూర్చి

"అబ్బ! ఇప్పటికయినా నా పట్టుదల నెరవేరింది. ఎలాగవుతేనేం, వెయ్యి రూపాయలు అట్టే పెట్టగలిగాను. కనకయ్యా! నీదగ్గర దాపరికం ఇక చాలు. నా వెయ్యిరూపా

యిలు నాకు పారెయ్యి...ఇంతవరకు భద్రంగా దాచినందుకు కృతజ్ఞుణ్ణి" అన్నాడు.

అక్కడున్న వాళ్ళందరికీ అప్పుడర్థమయ్యింది స్నేహితు లిద్దరి రూపాయల లెఖ్ఖలు. 'వీరేశం కనకయ్యదగ్గర దాస్తున్నాడన్నమాట' అనుకున్నారు.

"తీసుకుపో...మట్టి రూపాయి లేగా-నాకేం!" నవ్వుతూ అన్నాడు కనకయ్య.

స్నేహితులంతా మొహాలు చూసుకున్నారు ఆశ్చర్యంగా. వీరేశంమ్మాత్రం నవ్వలేదు. మొహం అదోలా పెట్టి "పరిహాసాల కిది సమయంకాదు కనకయ్యా! నా రూపాయిలు నాకిచ్చేయ్...వీళ్లంతా నిజంగా అవి మట్టి రూపాయలే అనుకోగలరు. అప్పుడే నేనొక పొలం బేరమాడానుకూడా... కొనుక్కోవాలి" అన్నాడు.

"ఏమిటోయ్ వీరేశం, మీగొడవ మాకేమీ అర్థంకాకుండా వుందే?" అన్నాడొక స్నేహితుడు. వీరేశం చెప్పటం మొదలుపెట్టాడు.

ఏముంది వీరన్నా! యీ మధ్య నేను బంగారం వర్తకం చేశాన్లే. మహాజోరుగా సాగింది. ఆడబ్బంతా నాదగ్గరుంచటం యెందుకని రోజుకి నూఱు చొప్పున కనకయ్య దగ్గర అట్టేపెట్టేవాణ్ణి. నాదగ్గరుంటే యెందుకైనా ఖర్చయి పోతాయని భయం. ఆ రూపాయిలే యిప్పుడు తెచ్చిమ్మంటుంటే, మనవాడు పరిహాసంలోకి దిగాడు."

కనకయ్య గుడ్లు తేలవేసి తెరచిన నోరుమూయకుండనే,

"అదేమిటి వీరేశం! మట్టిరూపాయలు రోజుకి నూఱు చొప్పున చెయ్యమని నువ్వేగా చెప్పావు. నాకు రూపాయి లిచ్చావంటూన్నావేమిటి?" అన్నాడు.

"నీకు మతిగాని పోవడం లేదు కదా! నీవుద్దేశం నాడబ్బంతాయెగ్గొడదామనేనా? ఆ పప్పులు నాదగ్గరుడకవు. వీళ్లంతా లేరా సాక్ష్యం! వీళ్ల ఎదురుగానే కదా, ప్రతిరోజూ లెఖ్ఖ అడిగేవాణ్ణి! వేషాలు వేయకండా నాడబ్బు తెచ్చిపడేయ్" వీరేశం మాటల్లోగాని, మొహంలోగాని మచ్చుకైనా పరిహాసమాడుతున్న సూచనలు అగుపించలేదు.

"ఏమిటి వీరేశం, యిదంతా నిజమేనా? నన్నేడిపించడానికా? "బావుందోయ్... స్నేహితుడివి కదా అని నమ్మితే, యిలా మోసం చెయ్యాలనుకుంటున్నావా? ఇక్కడ తేలే వ్యవహారంకాదు. గ్రామ పెద్ద దగ్గరికి పద...మీరంతా కూడా రండోయ్" అంటూ ముందు దారి తీశాడు వీరేశం.

కనకయ్యకి అంతా అయోమయంగా, యేదో అగాధంలో దిగుతున్నట్టగా అనిపించింది. భారంగా అడుగులు వేస్తూ తతిమ్మా స్నేహితులతో పాటు బయల్దేరాడు. ఈ దుస్థితి అంతా తను కోరి తెచ్చుకున్నట్టే అనిపించింది. వీరేశది, దుర్మార్గానికి మనసులో యెంతగానో తిట్టుకున్నాడు.

అంతా కలిసి గ్రామపెద్ద దగ్గరికి వెళ్లారు. అక్కడ కనకయ్య మొదటినుంచీ జరిగిన కథ పూసగుచ్చినట్టు చెప్పాడు. కాని, అదిమెవ్వరూ నమ్మలేదు. కనకయ్య తన డబ్బు యెగగొట్టడానికే ఇలా చెప్తున్నాడని అందరికీ నమ్మకం కలిగించాడు వీరేశం. ఇంకేముంది? సాక్ష్యం వీరేశం వేపే బలంగా వుంది. గ్రామపెద్ద మాత్రం యేంచేస్తాడు? వేయిలూపాయిలు తప్పక యిచ్చుకోవాలని కనకయ్యతో చెప్పాడు.

ఆ సమయంలో కనకయ్య దురవస్థ వర్ణనాతీతం. కుప్పగా కూలిపోయి నెత్తి నోరు కొట్టుకుని యేడవటం మొదలుపెట్టాడు. కాదూ మరి! వెయ్యిరూపాయిలంటే మాటలతో పనా?

గ్రామపెద్ద యింటినుండి అంతా తిరుగుముఖంపట్టారు. వీరేశం కంటతడిపెట్టుకుని ఒంటరిగా నడుస్తున్న కనకయ్య సమీపించి "ఇప్పుడైనా నా చాతుర్యం తెలిసిందా?" మెల్లగా అన్నాడు నవ్వుతూ.

కనకయ్య వళ్లు మండిపోయింది. కోపం అధికమయ్యింది.

"తెలిసిందయ్యా తెలిసింది! ఎలాగవుతేనేం అన్యాయంగా నాకొంప ముంచావుకదా! నన్ను సర్వనాశనం చేశావు. ఇంత దుర్మార్గుడవని నేనెప్పుడూ అనుకోలేదు" అన్నాడు వుద్రేకంగా కనకయ్య.

వీరేశం పెద్దపెట్టున నవ్వాడు. స్నేహితులంతా ఆ నవ్వుకి ఆశ్చర్యపోయి చూస్తున్నారు.

"ఎందుకలా బాధపడతావు? అంతా మర్చిపో కనకయ్యా... చూశావా యెంత నాటకమాడానో! చాతుర్యం వుండాలేగాని ఒక అబద్ధాన్ని యెంతో నిజంగా మార్చవచ్చు...ప్రత్యక్షంగా, అనుభవపూర్వకంగా నువ్వు గ్రహించావు

రకడ-పోకడ

"కంగ్రాచులేషన్స్, రావుగారూ" అన్నాను హాలులోనుంచే, మాయింటివేపు వస్తున్న రావుగారినిచూచి.

ఏదో నేనే ప్యాసైనట్టు అభినందిస్తున్నారు." అన్నా రాయన, నా కంగ్రాచులేషన్సు కేనికోసమో అర్థమైపోయి

"అదికాదండీ. "పితృ సమో జ్యేష్ఠ" అన్నారు గదా పెద్దలు. మీవాడు అందులోనూ జ్యేష్ఠుడు, పైగా ఫస్టుక్లాసులో ప్యాసయ్యాడంటే మీకుకాక మరెవ్వరికియ్యాలి కంగ్రాచులేషన్సు!" అన్నాను ఆయనను హుషారు చెయ్యడానికి.

"నిజమే ననుకోండి, అయినా అప్పుడే ఏమయింది? ఇప్పటికి ఇల్లలికినట్టు. పండగంతా ముందరేవుందిగదా? అసలు చిక్కంతా ఇప్పుడే వచ్చింది. ఇంతవరకూ ఏ ఆలోచనా అక్కరలేకుండా సాగిపోయింది వాడి చదువు. ఈ ఇంటరు పూర్తి అయాక దోవలు చీలుతాయిగదా" అని, గొంతు కొంచెము తగ్గించి "అయితే శాస్త్రిగారూ, మనవాణ్ణి ఏ లైనులో పెడదామంటారూ?" అన్నారు రావుగారు నేనొక్కడనే తనకు ఆప్తుడైనట్టూ, నా ఆలోచననే శిరసా వహించేటట్టూనూ.

"మరి ఆ ప్రశ్న వేశారు కనుక, దానికి సమాధానం మనం తేల్చాలి, ముందర కొంచెం కాఫీసేవిద్దాం. ఆ తరువాత ఆలోచన పాదరసం లాగా పరుగెట్టుతుంది." అన్నాను నేను, నా మాటలు లోపలికి వినిపించి శ్రీమతి కాఫీ పంపించాలనే ఉద్దేశంతో.

కె. వి. వై. శాస్త్రి

రామారావుగారికి యీ సందర్భంలో ఆ ఆనందం ఆ ఉత్సాహం కలగడం సహజమేనని ఒప్పుకోవాలి కట్టాడు ప్రసాదు పుట్టినప్పటినుంచీ వాడి భవిష్యత్తునుగురించి ఆయన కలలు కంటూనే ఉన్నాడు. మావాడు నాలాగ తాలూకా గుమాస్తా పని చెయ్యకూడదు. నేను పడ్డట్టుగా వాడు నీచేత మాటలుపడతా డనుకోకు" అనేది అతను తన భార్యతో చేసే స్టాక్ జోక్. కొడుకు ఒక్కొక్క క్లాసే గెంటుక్కుతూంటే ఆయన ఆశలు కూడా క్రమంగా సిరస్వరూపం తాల్చినవి. తాను యెన్ని కష్టాలు పడా సరే, ప్రసాదును పైచదువుకు పంపించాలి. ఆతరువాత వాడు ఏ డాక్టరో ఇంజనీరో అయితే మిగతా కుర్రాళ్ల పూచీ తనకేమీ అక్కరలేకుండా సంసారాన్ని వాడే ఆదుకుంటాడు. తాను రిటైరయి హాయిగా మనమళ్ళని ఎత్తుకుంటూ రోజులు గడిపెయ్యవచ్చు" ఇవీ అతని ఆలోచనలు.

నిన్న మొన్నటివరకూ సలహా అడిగారేకాని, ఇంటరులో ప్రసాదుకి బె పి. సి. గ్రూపులో సీటు సంపాదించినప్పుడే ఆయన ప్లాను మాకందరికీ తెలిసిపోయింది. అంతవరకూ ఇంజనీరింగు మీదే దృష్టి ఉన్నా, క్రమంగా దానిమీద మోజు తగ్గి, డాక్టరీయే అటు ఉద్యోగానికీ, యిటు ప్రైవేటు ప్రాక్టీసుకి తగినదనీ, ప్రసాదు డాక్టరే కావాలనీ, ఆయన అప్పుడప్పుడనడం, మేము ఊకొట్టడం కూడా కద్దు.

'కాఫీ కాతే' మా సంప్రదింపుల పర్యవసానం ఏమిటంటే: ప్రసాదును డాక్టరీకే పంపాలి. విశాఖపట్టణం కంటే కూడా మద్రాసయితే విద్యా సౌకర్యాలు బాగుంటాయి. కనుక తనకు ఇంటిదగ్గర కష్టమయినా, మద్రాసు మెడికలు కాలేజీకే పంపించాలి.

భగవదనుగ్రహంవల్ల సీటు కూడా ప్రత్యేక రికమెండేషన్లు ఆశ్టే అక్కరలేకుండానే లభ్యమయింది. కాలేజీ తెరవడం, ఇక్కడ ట్రాన్సుఫరు సర్టిఫికేటు తీసుకోవడం, పిల్లవాడి పొరుగూరి మకాముకు కావలసిన సరంజాము చేకూర్చడం, బట్టలు కుట్టించడం, మద్రాసుపరిస్థితులను గురించి తెలిసినవాళ్ళ నందరినీ వాకబుచెయ్యడం, ఈ హడావుడితో పాపంరామారావుగారికి తీరికే లేకుండాపోయింది. ప్రసాదును మద్రాసుకు పంపించవలసినరోజు ఇట్టే వచ్చేసింది.

కొత్తచోటులో, అందులో చెన్న పట్టణంలాంటి బస్తీలో ఎల్లా మెలకువగా ఉండాలో, స్నేహితుల్ని ఎంచుకోవడంలో ఎల్లా జాగ్రత్తపడాలో-ఇలాగ తనకు తోచిన సలహాలన్నీ చెప్పారు రామారావుగారు. అవన్నీ మద్రాసు మహానగర సందర్శన కుతూహలంలో ఉన్న ప్రసాదు సావధానంగా విన్నాడా లేదా అన్నది వేరే సంగతి. "నాయన ఎన్నడూ పొరుగింట భోజనం చేసి ఎరగడు. ఆ ఉప్పూ కారం లేని అరవ హోటళ్లలో అన్నం ఏమి పసి సహిస్తుందని' తల్లివాపోయింది. తను చెయ్యగలిగిందంతే నన్నట్టు బలవంతంమీద ప్రసాదు సామానుల లిస్టులో ఆవకాయజాడీ, కందిపొడుం డబ్బా చేర్పింది. "అన్నయ్యా, మద్రాసునించి నాకు ఏం తెచ్చిపెడతావురా? కళ్ళు తిప్పే బొమ్మ మరిచిపోకేం:" అంటూ ప్రసాదు చెల్లెలు రమ, ఏడేళ్లది ఆ రోజల్లా తన కోరికలు ఏకరువు పెడుతూనే ఉంది. నాలుగో క్లాసు చదువుతున్న సోము తనకు కావలసిన రంగుల క్రేయన పెట్టె, రంగుల బొమ్మల కథల పుస్తకాలూ, రెండువైపులా పాళీలుండే కలమూ, ఇత్యాదులన్నీ ఒక కాగితంమీద లిస్టువ్రాసి, ఆ కాగితం ప్రసాదు పర్సులో స్వయంగా పెట్టాడు. పెద్దలకు నమస్కారాలతోటి, చిన్నలకు ముద్దులతోటి సెలవు చెప్పి ప్రసాదు బయలుదేరాడు.

రావుగారికి మానసికంగా చాలా సంతృప్తి కలిగించిన యీ విషయం, ఆర్థి

★ చాతుర్యం ★

కదా? నువ్వు నాకివ్వాల్సినవి వర్తిమట్టి రూపాయిలే" అన్నాడు వీరేశం.

"ఆరి పిడుగా! యెంత గొప్ప నాటక మాడావు?"అంటూ ముక్కుమీద వేలువేసుకున్నారు స్నేహితులంతా.

కనకయ్య దుఃఖాన్నంతా క్షణంలో మర్చిపోయి పొంగుకొస్తున్న ఆనందంతో వీరేశాన్ని కౌగలించుకున్నాడు. "వీరేశం! నీ చాతుర్యం మరెప్పుడూ చూపించబోక" నవ్వుతూ అన్నాడు కనకయ్య. అంతా ఒక్కపెట్టున నవ్వారు.

(బెంగాల్లో చెప్పుకునేకథ)